# మార్కెట్లోకి లేస్ ఉత్పత్తులు

హైదరాబాద్, మే 5, బిజినెస్ బ్యూరో: చిరుతిండ్లు ఉత్పత్తి చేసే లేస్ బ్రాండ్ తొలిసారిగా వినియోగదారుల సూచనతో ఉత్పత్తి చేసిన నాలుగు ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ సందర్భంగా కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రుచిరా జైట్లీ మాట్లాడుతూ వినియోగదారుల సూచనలతో మరికొన్ని ఉత ్పత్తులను మార్కెట్లోకి ప్రవేశపెట్టాలని కంపెనీ నిర్ణయించింది. కంపెనీకి మూడు నెలల్లో 13లక్షల సూచనలు వచ్చాయి. ఇప్పుడు విడుదల చేసిన అత్యంత ప్రజాదరణ పొందిన ఉత్పత్తిని మాత్రమే మార్కెటింగ్ చేస్తారు. ఈ ఫ్లేవర్ ఉత్పత్తిని రూపొందించిన వ్యక్తికి



రూ.50లక్షల గ్రాండ్ ప్రైజ్ మనీతో పాటు ఆదాయంలో ఒక్క శాతం వాటా ఇస్తారు. మస్తానా మ్యాంగో, తంగ ట్విస్ట్, హాఫ్ హారె చిల్లీ, చీజ్ మెక్సికో వంటి పేర్లతో ప్రస్తుతం నాలుగు ఉత్పత్తులు మార్కెట్లో లభ్యమవుతాయి. ఇండియాలో చిరుతిండ్ల వ్యాపారం భారీగా పుంజుకుంటుందని, ఈ ఆర్థిక సంవత్సరంలో మంచి వృద్ధిరేటు సాధిస్తుందని ఆమె వ్యక్తం చేశారు.